క్లుప్తంగా

సాగు హక్కు పత్రాలు మంజూరు చేయండి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సమస్య వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: ఉరవకొండ నియోజకవర్గంలో అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులకు వెంటనే సాగుహక్కు పత్రాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి రాష్ట్ర విద్యుత్, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో మంత్రిని వజ్రకరూరు మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులతో కలసి మాజీ ఎమ్మెల్యే కలిశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు కొర్రా శివాజీనాయక్, ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

‘మధ్యాహ్నం 3 వరకూ పనిచేయాలి’

కుందుర్పి: అంగన్‌వాడీ కేంద్రాలు మధ్యాహ్నం 3 గంటల వరకూ పనిచేయాలని కంబదూరు ఐసీడీఎస్ సీడీపీఓ వనజ అక్కమ్మ సూచించారు. శుక్రవారం కంబదూరు ప్రాజెక్ట్ పరిధిలోని పలు అంగన్‌వాడీ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. మండలంలోని ఏళ్ల చింత, బొమ్మాజిపల్లి అంగన్‌వాడీ సెంటర్లు 12 గంటలకే మూతపడడంతో సీడీపీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అంగన్‌వాడీ వర్కర్లకు మెమోలు ఇస్తామన్నారు. పౌష్టికాహారం పంపిణీలో పూర్తి పారదర్శకత పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల మేరకు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సీడీపీఓ వెంట ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ముత్యాలరెడ్డి తదితరులున్నారు.

బీఎంఎస్ ఉపాధ్యక్షురాలిగా పద్మావతి



ఉరవకొండ: భారతీయ మజ్దూర్ సంఘ్ అఖిల భారత ఉపాధ్యక్షురాలిగా మండలంలోని వెలిగొండ గ్రామానికి చెందిన కె.వి.పద్మావతి నియమితులయ్యారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 7, 8, 9 తేదిల్లో బిహార్‌లోని పాట్నాలో అఖిల భారత మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ మహాసభలు జరిగాయన్నారు. ఈసభల్లో బీఎంస్ జాతీయ అధ్యక్షుడు పాండ్యా, ప్రధాన కార్యదర్శి రవీంద్ర తనను ఏకగ్రీవంగా జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతానని ఆమె తెలిపారు.

టైర్లు పగిలి పక్కకు దూసుకెళ్లిన లారీ

రాయదుర్గం రూరల్: రాయదుర్గం- కణేకల్లు రహదారిలోని ధర్మపురి ఫారెస్ట్ మలుపు వద్ద ఉన్న మారెమ్మ దేవాలయం సమీపంలో శుక్రవారం ఓ లారీకి టైర్లు పగలడంతో ఫారెస్ట్‌లోకి దూసుకెళ్లింది. పక్కనున్న శ్రీరామిరెడ్డి తాగునీటి పైపులైను ఎక్కి , అవతలకు వెళ్లి ఆగిపోయింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. అయితే శ్రీరామిరెడ్డి పైపులైను పగలి నీరు వృథాగా పోతుండడంతో అధికారులు వెంటనే నీటి సరాఫరాను నిలిపివేశారు. వెంటనే పైపులైను మరమ్మతు చేపట్టి, నీటి సరాఫరా పునరుద్ధరిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ క్రిష్ణారెడ్డి తెలిపారు.

అభివృద్ధి ప్రణాళికపై చర్చ



టి.వీరాపురంలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్: మండలంలోని 19 గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. అభివృద్ధి , ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చించారు. అలాగే మండలంలోని టి.వీరాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ కేరెమ్మ కట్ట వద్ద సర్పంచ్ ఓబుళమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో కొత్తగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు గ్రామంలోని డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మల్లి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్క ర్లు, వలంటీర్లు, గ్రామ పెద్దలు బొమ్మయ్య, రామాంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వజ్రకరూరు: కణేకల్లు మండలం గరుడచేడు గ్రామానికి చెందిన రైతు బెస్త బలరాం(39) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వజ్రకరూరు ఏఎస్‌ఐ వేణుగోపాల్ తెలిపారు. ఈనెల 10న జరిగిన జనార్దన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు వజ్రకరూరులోని బంధువుల ఇంటికి ఆయన వచ్చాడు. ఈనెల 11న సొంతూరుకు బయలుదేరాడు. అయితే ఆయన ఇంటికి రాకపోవడంతో ఈనెల 13న భార్య లక్ష్మీ వజ్రకరూరు పోలీస్ స్టేషన్‌లో భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. కాగా వజ్రకరూరులోని మోడల్ స్కూల్ సమీపంలో అతడు చెట్టుకు ఉరేసుసుకుని మృతిచెందినట్లు శుక్రవారం సాయంత్రం పోలీసులు గుర్తించారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు అప్పులబాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేసుకున్నామని ఏఎస్‌ఐ తెలిపారు. అతడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులున్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- మహనీయుల జీవితాలు యువతకు ఆదర్శం
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కళ్యాణదుర్గం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి, నినాదాలు చేస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



కణేకల్లు: అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కళ్యాణదుర్గం సాక్షి బృందం: అంబేడ్కర్ ఆశయాలను కొనసాద్దామని....మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక అనంతపురం రోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని...మహనీయుల అడుగు జాడల్లో నడుద్దామని ఆమె పిలుపునిచ్చారు. మంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలంటే సీఎం వైఎస్ జగన్‌కు ఎంతో అభిమానమన్నారు. అన్ని రాజకీయ పదవుల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు సముచిత స్థానం కల్పించారన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లల్ని బాగా చదివించాలన్నారు. అనంతరం బహుజన ఉద్యమకారులైన ఛత్రపతి శివాజీ, మహాత్మా జ్యోతిబా పూలే, అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ బ్యాక్‌వర్డ్, మైనార్టీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. అదేవిధంగా డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బి శ్రీనివాసులు, సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు సుధాకర్, నాగమధు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, సీనియర్ నాయకుడు నరేంద్రరెడ్డి, ఎంపీపీ మారుతమ్మ, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ రామచంద్ర, సోషల్ వెల్ఫేర్ అధికారి నరసింహారావు, వార్డెన్ నాగరాజు, ఆంజనేయులు, అర్చన, మల్లికార్జున, ఎంఈఓ శ్రీధర్, ఉద్యోగులు నారాయణ, సురేష్, నాగరాజు, తిప్పేస్వామి, రాయల్ వెంకటేశులు, సురేంద్ర, ఎర్రిస్వామి, పెరుగు తిమ్మరాజు, షేక్షావలి, అప్జల్, బిక్కిహరి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం, దళిత, గిరిజన సంఘాల నాయకులు ఆర్‌కే రాజు, తిప్పేస్వామి నాయక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో విశ్రాంత ఉద్యోగులు కొవ్వొత్తులతో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అలాగే బోరంపల్లిలో ట్రాక్టర్‌పై అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు.

» శెట్టూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణ, టైలర్ వన్నూరుస్వామి, గౌరయ్య, నాగరాజు, రఘు, ఆనంద్ గ్రామ వలంటీర్లు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అండవిగొల్లపల్లిలో సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ నరసింహులు, నాయకులు రాజశేఖర్, లింగయ్య అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసి, కేక్ కట్ చేశారు. లక్ష్మంపల్లిలో ఎస్‌ఐ యువరాజ్, సర్పంచ్ వన్నూరుస్వామి, నాయకులు ముత్యాలు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి చలివేంద్రం ఏర్పాటు చేశారు. శెట్టూరు పీహెచ్‌సీలో ఎంఈఓ శ్రీధర్ అధ్వర్యలలో గర్భిణులు, బాలింతలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చింతర్లపల్లిలో దళిత నాయకులు, ఉద్యోగులు జయంతి వేడుకలు నిర్వహించారు. కనుకూరు, ములకలేడు, యాటకల్లు, అయ్యగార్లపల్లి, బచ్చేహళ్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

» బ్రహ్మసముద్రం మండలంలోని పోలేపల్లి, ముప్పలకుంట , పిల్లలపల్లి, కన్నేపల్లి, బొమ్మగానిపల్లి , వేపులపర్తి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ యువత ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

» కంబదూరు మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర జానపద,సృజనాత్మక ఆకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, నాయకులు మల్లేష్, రామస్వామి, విల్సన్, గోపి, రాజు, కిరణ్, శివప్రసాద్, మల్లికార్జున, నారాయణప్ప, గురు, హనుమంత రాయుడు, నగేష్, శ్రీకాంత్, భరత్ పాల్గొన్నారు.

» కుందుర్పి మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, జెడ్పీటీసీ రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్ ,అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్

ఉరవకొండ సాక్షి బృందం: అంబేడ్కర్ ఆదర్శనీయుడని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి పార్టీ నేతలతో కలసి మాజీ ఎమ్మెల్యే ర్యాలీగా వచ్చి క్లాక్‌టవర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి భారీ కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వైస్ ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ గోవిందు, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, బళ్లారి ఆసీఫ్, పామిడి సలీం, చెంగల మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు అందించారు. ఆల్‌ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూరల్ సీఐ శేఖర్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

» విడపనకల్లు మండలంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు బి.సుంకన్న, నాయకులు ఆనందరాజు, చెంద్రాయుడు, వీరప్ప, ఎర్రిస్వామి, కరణం భీంరెడ్డి, రాజశేఖర్, గడేకల్లు సర్పంచు సుశీల, ఉమాశంకర్, హంపయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

» వజ్రకరూరు మండలంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో సర్పంచు మోనాలిసా, పార్టీ ఉపాధ్యక్షుడు ఉస్మాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాకెట్ల బాబు, ఎస్సీసెల్ నాయకులు, వాల్మీకిసంఘం నాయకులు, ఉపసర్పంచు మధురెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు. రూపానాయక్‌తండాలో బంజారా సంఘం జాతీయ నాయకుడు ఎస్‌కే కేశవనాయక్, మండల నాయకుడు సుబ్రమణ్యంనాయక్, గ్రామస్తులు అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు.

» బెళుగుప్ప మండలంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, సర్పంచ్ సాలిబాయి, వైస్ సర్పంచ్‌లు పాతన్న, సాహితిరెడ్డి, రామిరెడ్డి, ఎంపీటీసీలు శకుంతలాబాయి, ఈశ్వర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గం టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి

దార్శనికుడు అంబేడ్కర్..

రాయదుర్గం సాక్షి బృందం: అణగారిన వర్గాలు కూడా సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత సాధించాలని జీవితాంతం తపించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి మనమంతా అడుగు జాడుల్లోనే నడుద్దామంటూ రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో చేపట్టిన భారీ ఊరేగింపు కార్యక్రమంలో విప్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వయాన గుర్రాల రథం నడిపి యువతను ఉత్సాహపరిచారు. అనంతరం విప్ మాట్లాడారు.. బలహీన వర్గాలకు భవిష్యత్తు, భరోసానిచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దర్శానికుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ స్ఫూర్తితోనే సీఎం జగన్ సంక్షేమ పథకాలు రూపొందించి, అమల్లోకి తీసుకొచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా సీఎం జగన్ చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాజకీయాల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీకి మాత్రమే దక్కుతుందన్నారు. కౌన్సిలర్లు వన్నూర్‌స్వామి, శారద, వార్డు ఇన్‌చార్జ్ రామాంజినేయులు, కొలిమి ఆనంద్, హంపన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, వాల్మీకి నాయకులు ఆర్‌ఎంపీ మల్లికార్జున, పవన్‌తో పాటు పట్టణంలోని పలు కాలనీలకు చెందిన దళితులు పాల్గొన్నారు.

» కణేకల్లు మండలంలోని కె.కొత్తపల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత, విప్ కాపు అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటైన సభలో కాపు మాట్లాడారు. చదువుతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ సాధ్యమని, ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించి అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. మీ పిల్లలకు చదివించే బాధ్యత సీఎం జగనన్న తీసుకుని, విద్య కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, డాక్టర్ సోమన్న, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మాబుపీరా, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, పూజారి శివయ్య, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, మారెంపల్లి నాగరాజు, కెనిగుంట రామిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

» రాయదుర్గం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు డిష్ గోవిందు, షబ్బీర్, వన్నూరు స్వామి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పార్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పవన్‌కుమార్, కొలిమి ఆనంద్, భాస్కర్, శ్రీరాములు పాల్గొన్నారు. అలాగే కౌన్సిల్ సభ్యులతో కలసి మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కౌన్సిలర్లు శారదాదేవి, శ్రీనివాసరెడ్డి, మంజునాథ, దేవరాజు, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, శ్రీరామిరెడ్డి, దివాకర్, కృష్ణమూర్తి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, నాయకులు ఆనందరెడ్డి, వెంకటరెడ్డి, మల్లికార్జున, లింగమయ్య తదితరులు నివాళులర్పించారు.

» రాయదుర్గం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కొండయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ విద్యావతి, కోఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, శివారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని టి.వీరాపురంలో సర్పంచ్ ఓబుళమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మహేష్ , గంగాధర, రామాంజినేయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

» డి హీరేహాళ్‌లో సర్పంచ్ హెచ్ లక్ష్మి తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి గొడిశెలపల్లిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్ స్వామి, స్వగ్రామంలో మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజ్‌నాయక్ వేడుకల్లో పాల్గొని అంబేడ్కర్ సేవలను స్మరించుకున్నారు.

» బొమ్మనహాళ్ మండలంలోని బొమ్మనహాళ్, ఉంతకల్లు, ఉద్దేహాళ్ తదితర గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్దేహాళ్ గ్రామంలో అంబేడ్కర్ కటవుట్ ఏర్పాటు చేసి నివాళుల్పరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ జి. శివ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ నీలవేణి, వైస్ ఎంపీపీ రమేష్ పాల్గొన్నారు.

» గుమ్మఘట్ట మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఎదుట అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, గోల్డ్ ఘని, అనంతరెడ్డి, సయ్యద్ బాష, రాఘవేంద్రరెడ్డి, గుమ్మఘట్ట రాజు, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదలకు వరం ‘వైఎస్సార్ ఈబీసీ నేస్తం’



సీఎం జగన్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే విశ్వ సమక్షంలో క్షీరాభిషేకం చేస్తున్న ఈబీసీ లబ్ధిదారులు

ఉరవకొండ: వెనుకబడిన వర్గాలనే కాకుండా అగ్రవర్ణాల్లోని పేద మహిళలను సైతం ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనకు ప్రతిరూపమే వైఎస్సార్ ఈబీసీ నేస్తమని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈబీసీ నేస్తం లబ్ధిదారులు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన అధ్వర్యంలో ఈబీసీ నేస్తం లబ్ధిదారులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీఓ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈబీసీ నేస్తం కింద నియోజకవర్గంలో దాదాపు 4వేల మంది మహిళలకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ఉపసర్పంచ్ వన్నప్ప, పార్టీ బీసీ సెల్, పంచాయతీ రాజ్ విభాగాల జిల్లా అధ్యక్షులు వీరన్న, బసవరాజు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న, వడ్లషేక్షావలి, పామిడి సలీం తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

కళ్యాణదుర్గం/ఉరవకొండ: అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రూరల్ ఎస్‌ఐ సుధాకర్ అన్నారు. కళ్యాణదుర్గంలోని అగ్ని మాపక కేంద్రంలో శుక్రవారం ఫైర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహించారు. ఈనెల 20 వరకూ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఫైర్ ఆఫీసర్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ ఆశాబేగం, డిపో మేనేజర్ రామచంద్ర, ట్రాన్స్ కో ఏఈ సలీం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ పట్టణంలోని అగ్నిమాపక పోలీసు కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఉరవకొండ అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ ఆర్టీసీ డీఎం బాలాజీ దయాళ్ హాజరయ్యారు.

గ్రామాభివృద్ధి కోసం ఇల్లు తొలగించుకున్నారు!



నక్కలపల్లిలో బస్సురాకకు అడ్డుగా ఉన్న రమణమ్మ, రామేశ్వరరెడ్డి ఇంటిని తొలగిస్తున్న దృశ్యం



రమణమ్మ, రామేశ్వరరెడ్డి దంపతులు

బెళుగుప్ప: మండలంలోని నక్కపల్లి మీదుగా బస్సులు, లారీలు వెళ్లలేక గ్రామం బయటే వెనుదిరగాల్సి వచ్చేది. గ్రామంలోని సీతారామాలయం సర్కిల్ వద్ద ఎం.రమణమ్మ, ఎం.రామేశ్వరరెడ్డి దంపతుల ఇల్లు అడ్డుగా ఉండటంతో వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. దీంతో రమణమ్మ, రామేశ్వరరెడ్డి దంపతులు గ్రామాభివృద్ధికి తమ ఇంటిని తొలగించుకునేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం గ్రామస్తులందరికీ విషయం తెలియజేసి సర్కిల్ వద్ద అడ్డుగా ఉన్న ఇంటిని తొలగించే పనులు చేపట్టారు. సుమారు రూ.10 లక్షల విలువ చేసే ఇంటిని తొలగించుకుని.. గ్రామంలోనే మరో ఇంటికి ఆ దంపతులు వెళ్లడంతో సర్పంచ్ రామిరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు.

పేదల సంక్షేమ సారథి జగన్



గుమ్మఘట్ట: గొల్లపల్లిలో ప్రభుత్వ పథకాలు తెలియజేస్తున్న జిల్లా వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి



కళ్యాణదుర్గం: ముదిగల్లులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం/కుందుర్పి/శెట్టూరు/గుమ్మఘట్ట/విడపనకల్లు/వజ్రకరూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు పథకాలు అందజేస్తూ సంక్షేమ సారథిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నరేంద్రరెడ్డి, తిరుమల వెంకటేశులు స్థానిక నాయకులతో కలిసి గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనల మధ్య తేడాలను ప్రజలకు వివరించారు. సీఎం జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటి యజమాని అనుమతితో అతికిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు భీమలింగ, వెంకటేశులు, పురుషోత్తం, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

» కుందుర్పి మండలంలోని మలయనూరు, కరిగానిపల్లి పంచాయతీల్లో జగననేన మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మలయనూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాధాస్వామి, సర్పంచ్ గోవిందమ్మ, మాజీ ఎంపీటీసీ గోవిందప్ప, నాయకులు సోము, రాజు, ప్రదీప్, ఓబన్న,ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

» శెట్టూరు మండల కేంద్రంతోపాటు, పెరుగుపాళ్యం, బచ్చేహళ్లి తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, నాయకులు పోస్ట్ రామకృష్ణ, బొమ్మజ్జి రమేష్, టైలర్ వన్నూరుస్వామి, సుధాకర్, బచ్చేహళ్లి సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ నరసింహులు, రాజశేఖర్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

» గుమ్మఘట్ట మండలంలోని గొల్లపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, సర్పంచ్ అనంతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నాగలక్ష్మి, మండల అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విజయేంద్ర, మాజీ ఎంపీటీసీ నల్లక్కి తిప్పేరుద్రప్ప, ఏడీసీసీ బ్యాంక్ అధ్యక్షుడు గెజ్జిని రామప్ప, తిమ్మారెడ్డి, నల్లక్కి పురుషోత్తం, అజ్జప్పతదితరులు పాల్గొన్నారు.

» విడపనకల్లు మండలంలోని విడపనకల్లు, గడేకల్లులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం చేపట్టారు.జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడ సుంకన్న పాల్గొన్నారు. అలాగే పాల్తూరులో కూడా సర్పంచు బీబ్లారాణి, ఆధ్వర్యంలో, పెద్ద కొట్టాలపల్లిలో సర్పంచు మోదుపల్లి రామాంజినేయులు,వైఎస్ ఎంపీపీ మోదుపల్లి సునీతారాణి ఆధ్వర్యంలో, కరకముక్కలలో సర్పంచు రామాంజనేయరెడ్డి, హావళిగిలో సర్పంచు గీతమ్మ, ఎంపీటీసీ రాజమ్మ, కళావతి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

» వజ్రకరూరు మండలంలోని గడేహోతురు, వెంకటాంపల్లిపెద్ద తండాలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు కె.సురేంద్ర, గ్రామ సచివాలయ కన్వీనర్ కె.పార్వతి, వైఎస్సార్‌సీపీ నాయకులు తి మ్మా రెడ్డి, పరమేసు, రామలింగ, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ, ఎంపీపీ దేవి పాల్గొన్నా రు.

నేడు ‘గడప గడపకూ మన ప్రభుత్వం’

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆవులదట్ల గ్రామంలో శనివారం ఉదయం 6 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలని వారు కోరారు.

సర్పంచ్ మృతి పార్టీకి తీరనిలోటు

బొమ్మనహాళ్: మండలంలోని ఏలంజి గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకురాలు తిమ్మక్క (55) మృతి పార్టీకి తీరనిలోటని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సర్పంచ్ అంత్యక్రియలు డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామంలో నిర్వహించారు. అంత్యక్రియల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళ్పరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ నీలవేణి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్‌లు యోగేశ్వరరెడ్డి, పరమేశ్వర, వన్నల్లి రామాంజనేయులు, కృష్ణ, గాథిలింగ, వీరన్నగౌడ్, నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, ముల్లంగి నారాయణస్వామి, వన్నూరుస్వామి, శీన, చిదానంద, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.